

మూసీకి పోటెత్తిన వరద.. రెండురోజులగా కురుస్తున్న వర్షాలతో మూసినదికి వరదనీరు పోటెత్తింది. ఈనేపథ్యంలో ముసారాంబాగ్ బ్రిడ్జిపై ఉధృతంగా ప్రవహించి వరదనీరు వచ్చి చేరుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అధికారులు ట్రాపిక్‌ను వేరే మార్గాల్లో మళ్లించారు. ముసారాంబాగ్ బ్రిడ్జి మూసివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక చాదర్‌ఘాట్ బ్రిడ్జి నుంచి నల్గొండ ఎక్స్‌రోడ్‌వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో అధికారులు అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

**రెండురోజులుగా కురుస్తున్న వర్షం**
**లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం**
**ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ**
**మూసారంబాగ్ బ్రిడ్జిపై**
**భారీగా ప్రవహిస్తున్న వరదనీరు**
**రహదారులపై వరద నీరు**
**ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు**
**పడుతున్న వాహనదారులు**

హైదరాబాద్ వార్త



# నగరం జలమయం



హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరానికి వరుణుడు మరోసారి వణికించేస్తున్నాడు. గతరెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రహదారులన్నీ జలమయయ్యాయి. పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. జనం రోజువారి కార్యకలాపాలను ఆంటకం ఏర్పడింది. నగరంలోని మెహిదీపట్నం, గోషామహాల్, మంగళ్‌హాట్, ఆసిఫ్‌నగర్, జియా గూడ, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఖైతరాబాద్, మెహదీపట్నం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బహదూర్‌పురా, ఫలక్‌నామా, చంద్రాయనగుట్ట, సికింద్రాబాద్, ప్యాట్నీసెంటర్, బేగంపేట్, అల్వాల్, చిలకలగూడ, తిరుమలగిరి, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి ప్రాంతాల్లో విస్తారంగా కురిసింది. పలు చోట్ల రోడ్లపై భారీగా వర్షం నీరు నిలిచింది. చాలా ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. ఈవానకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో చెట్లకొమ్మలు ఇరిగి రోడ్డుపై పడ్డాయి. ఇటు జీహెచ్‌ఎంసి అధికారులు అప్రమత్తం అయ్యారు. లోతట్లు ప్రాంతల ప్రజల్ని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలు చోట్ల భారీగా వర్షం నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అయితే ఇలా మరో రెండు రోజులపాటు వర్షం కురుస్తూనే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల హుస్సేన్ సాగర్ నిండు కుండాలా మారుతుంది. నగరంలోని వ్యాపించి ఉన్న నాలాల ద్వారా వరద నీరు హుస్సేన్ సాగర్‌లోకి చేరుతుంది. ఈక్రమంలో సాగర్‌లోకి వస్తున్న వరద పరిస్థితి జీహెచ్‌ఎంసి లేక్స్ విభాగం అధికారులు 24గంటలు పరిశీలిస్తున్నారు. దీంతో హుస్సేన్‌నాగర్‌లో చేరిన వరద నీరు ఎప్పటికప్పుడు బయటకు వెళ్ళేలా రెండు అలుగులు,ఒక తూము తెరిచారు. ఆలుగులు, తూముకు అడ్డు పడుతున్న చెత్తాచెదారాన్ని ప్రత్యేక యంత్రాలు,సిబ్బందితో ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉన్నారు. ఎవడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నగరవ్యాప్తంగా మాన్‌సూన్ ఎమర్జెన్సీ, డిఆర్‌ఎఫ్ బృందాలు, అధికారులను జీహెచ్‌ఎంసి అప్రమత్తం చేసింది.

# రేపే నిమజ్జనం

ట్యాంక్‌బండ్‌పై క్రేన్‌లను సిద్ధం చేసిన అధికారులు

**ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి తలసాని, మేయర్ విజయలక్ష్మి**

హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శుక్రవారం జరిగే గణేష్ నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడిక్కడే విగ్రహాల నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. అందుకు అనుగుణంగా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మట్టి ప్రతిమలను మాత్రమే హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేసేలా అధికారులు ఏర్పాట్లు చేసినా.. అన్ని రకాల విగ్రహాలను అందులో నిమజ్జనం చేస్తున్నారు. అలాగే నిమజ్జనానికి 303.30కిలో మీటర్ల పొడవునా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. మొత్తం 10,470 మంది సిబ్బంది కాగా సాగర్ వద్ద ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడానికి వెయ్యిమంది విధుల్లో ఉండనున్నారు. అలాగే సాగర్ చుట్టూ మొత్తం 12కిలోమీటర్ల మేర బారికేడింగ్ ఏర్పాటు చేశారు. ఎవరూ ప్రమాదవశాత్తు నీటిలో పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే అగ్రిమాపకశాఖ శోభయాత్ర జరిగే రోడ్లలో 38 అగ్ని నిరోధక యంత్రాలను ఏర్పాటు చేస్తుంది. విద్యుత్‌శాఖ సాగర్ చుట్టూ 48 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసింది. అలాగే మరో 106 ట్రాన్స్‌ఫార్మర్లను ఇతర ప్రాంతాల్లో సిద్దంగా ఉంచింది. అంతేకాకుండా గణనాథుల ఊరేగింపుపై పోలీసులు సాంకేతిక అస్త్రం ప్రయోగించనున్నారు. నిమజ్జనం సాఫీగా సాగేందుకు అడుగడుగునా సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్వేశాలు రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచారు. సుమారు 200నుంచి 300మందిని బైండోవర్ చేశారు. ఊరేగింపులో సంఘవిద్రోహాశక్తులను గుర్తించేందుకు కృత్రిమమేధను వినియోగించనున్నారు. ఈఏడాది నగర పోలీసులు శోభయాత్ర సందర్భంగా తొలిసారిగా డ్రోన్‌కెమెరాలు వినియోగిస్తున్నారు. అక్కడ రికార్డైన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షించనున్నారు. అలాగే 20నుంచి 30వేలమందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**నిమజ్జనానికి ఎలాంటి అంక్షలు లేవు : మంత్రి తలసాని**

గణేష్ నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసిందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. నిమజ్జనాల విషయాల్లో ఎలాంటి ఆంక్షలు లేవని ఆయన స్పష్టం చేశారు. బిజెపి కావాలనే ప్రజల్లో గందరగోళం సృష్టిస్తుందని మండిపడ్డారు. మండగలను రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలిన చేసుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం ఖైరతాబాద్ మహాగణపతిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి తలసాని అనంతం మేయర్ విజయలక్ష్మి అధికారులతో కలిసి ట్యాంక్‌బండ్‌పై ఏర్పాట్లు పరిశీలించారు. ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్‌నెంబర్ 1నుంచి బయలుదేరి ట్యాంక్‌బండ్ వరకు వెళ్ళి పరిశీలించారు. పోలీసు సహా అన్ని ప్రభుత్వశాఖలు నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఓవైపు గణేష్ నిమజ్జనాలకు ఏర్పాట్లు జరుగుతుంటే ..మరోవైపు ర్యాలీలు, దీక్షలు ఎందుక చేస్తున్నారో అర్థం కావడంలేదని తలసాని అన్నారు.





ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్, మేయర్ విజయలక్ష్మి

# లీజుకు రైల్వే స్థలాలు

## కేంద్ర కేబినెట్ తాజా నిర్ణయం

## రాష్ట్రంలోని ఖాళీ స్థలాలపైనా కేంద్రం ఆరా?!

హైదరాబాద్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : ఇప్పటికి దాకా తెలంగాణ ఆర్‌టిసి స్థలాలను లీజుకు ఇవ్వడం చూశాం. అది కూడా కొన్నేళ్లకు ఆ స్థలాలు ఎప్పటికి మళ్లీ తెలంగాణ సర్కారు చేతికి వస్తాయో తెలియని పరిస్థితి. ఇప్పుడు ఇదే బాటలో రైల్వే శాఖ కూడా పయనించబోతోంది. ఇప్పటి దాకా రైల్వే స్థలాల లీజు ఊసే లేని పరిస్థితి ఉండగా తాజాగా ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు రైల్వే స్థలాలను లీజుకు ఇచ్చేందుకు కేంద్ర సర్కారు నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో దక్షిణ మధ్య రైల్వేలోనూ రైల్వే స్థలాలు లీజుకు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవచ్చుని తెలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో బుధవారం నాడు భేటీ అయిన కేంద్ర కేబినెట్ ఓ కీలక నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు దమ రైల్వే వర్గాల్లోనూ చర్చనీయాంశమవుతోంది. భారతీయ రైల్వేలకు చెందిన స్థలాలను లీజుకు ఇచ్చే విషయమై కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి దాకా రైల్వే స్థలాలను లీజుకు ఇచ్చే అవకాశమే లేక పోగా.. తాజాగా ఈ స్థలాలను ప్రైవేటు వ్యక్తులు లీజుకు తీసుకునే వెసులుబాటు కల్పించడం ప్రధానాంశం కావడం గమనార్హం. ముఖ్యంగా పిఎం గతిశక్తి యోజనకు నిధులు సమకూర్చుకునేందుకు రైల్వే స్థలాలను లీజుకు ఇవ్వాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించినట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. ఇక పిఎం శ్రీ పేరిట సర్కారీ స్కూళ్ల మెరుగుదలకు ప్రధాని మోడీ ప్రకటించిన నూతన పథకానికి కూడా కేంద్ర మంత్రి వర్గం ఆమోద ముద్ర వేసింది. రానున్న ఐదేళ్లలో 14 వేల స్కూళ్లను రూ. 23 వేల కోట్లతో అభివృద్ధి చేయాలని ప్రధాని మోడీ మంత్రివర్గం తీర్మానించిందంటున్నారు. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 18 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చూకూరనుందని కేబినెట్ చెబుతోందంటున్నారు. కాగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోనూ ఖాళీ స్థలాలు ఏమైనా ఉంటే వాటిని లీజుకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికార వర్గాలు పరిశీలించే అవకాశాలను తోసిపుచ్చలేమన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**2019లో మన వద్దా..** గతంలో ఒకటి రెండేళ్ల కిందట తెలంగాణలోనూ ఇలాంటి పనులనే దక్షిణ మధ్య రైల్వే కూడా చేపట్టింది. ఉదా.. 2019 ఏడాది డిసెంబర్ మాసంలో రైల్ లాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చిలకలగూడలోని 9 ఎకరాల భూమిని లీజుకు ఇచ్చేందుకు బిడ్లను పిలిచారు. తాజాగా ఇప్పుడు ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నా లీజుకు ఇచ్చే ఛాన్స్‌ను తోసిపుచ్చలేమని దమ రైల్వే ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు.

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు

# చాటిచెప్పేలా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు

ధర్నాచౌక్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు మన దేశానికి చాటిచెప్పే విధంగా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు ఈనెల 16, 17, 18 తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని తెలంగాణ పశుసం వర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ స్పష్టం చేశారు. బుధ వారం ఆయన మంత్రులు శ్రీనివాసగౌడ్, సత్యవతి రాథోడ్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంక టేష్, రసమయిబాలకిషన్, మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్‌లతో కలసి ఎన్టీఆర్ స్టేడియంలో 17వ తేదీ జరగబోయే జాతీయ సమైక్యతా వజ్రోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 16 న రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు ఉంటాయని, 17 వతేదీ కొన్ని వేలాదిమంది కళాకారులతో కలసి మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబిం బిస్తూ, పీపుల్స్ ప్లాజా నుండి భారీ ర్యాలీ పీవీ నరసింహారావ్ మార్గ్, ఎన్టీఆర్ మార్గ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వస్తుందని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి గౌరవ వందనం సమర్పించిన అనంతరం ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకోవటం జరుగుతుందని, ఎన్టీఆర్ స్టేడి యంలో నిర్వహించబోయే కార్యక్రమంకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారని వివరించారు. మంత్రి శ్రీనివాసగౌడ్ మాట్లాడు తూ సతరాచరిక వ్యవస్థనుండి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి అడుగుపెట్టిన రోజు సెప్టెంబర్ 17 అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమనేత అయిన మన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 16, 17, 18 తేదీలలో జరగబోయే వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తా మని తెలిపారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో గిరిజనుల పాత్ర గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు.



ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి రాథోడ్ తదితరులు

# విద్యార్థిపై వార్డెన్ అసభ్య ప్రవర్తన.. కేసు నమోదు

హయత్‌నగర్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త : విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు కంటికి రెప్పలా కాపాడాల్సిన హాస్టల్ వార్డెన్ విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి పట్ల వారం రోజులుగా వార్డెన్ వేదిస్తున్నాడు. పక్కనే పడుకుని వెకిలి చేష్టలు చేస్తుండడంతో విద్యార్థి తన తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం హాస్టల్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. వార్డెన్‌పై చట్లరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంఈవో హీర్యా నాయక్ హాస్టల్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థులను, హాస్టల్ సిబ్బందిని విచారించారు. కాగా.. వార్డెన్ కొంత కాలంగా తమను వేధిస్తున్నాడని, ఈ విషయంపై ప్రిన్సిపల్‌కు సైతం ఫిర్యాదు చేశామని విద్యార్థులు తెలిపారు. వార్డెన్ ప్రవర్తన కారణంగా తాము భయాందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఈవిషయంపై ఎంఈవో మాట్లాడుతూ... హాస్టల్‌కు పర్మిషన్ లేదని వెంటనే మూసివేయాలని నోటీసు జారీచేశామని తెలిపారు. పూర్తి విచారణ జరిపి వార్డెన్‌పై చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు వివరించారు.

# పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి: గద్దర్

సైఫాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త: న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరును నామకరణ చేయాలని ప్రజా గాయకుడు గద్దర్ కోరారు. ఇందుకోసం ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణంగా మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ మేరకు బుధవారం లిబర్టీ వద్దగల ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంకు గద్దర్ విచ్చేసి పార్టీ నాయకులకు వినతి పత్రాన్ని సమర్పించి మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో ఆమె ఆద్మీ పార్టీ అధికారంలో ఉందని, కోట్లాది మంది ప్రజల హృదయాలలో పార్టీ ఉందని ఈ తరుణంలో పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ పార్టీకి చిపురుగుర్తు పెట్టి సామాన్య ప్రజల్లో మార్పు రావడానికి కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. పార్టీ సెర్చ్ కమిటి ఛైర్ పర్సన్ ఇందిరాశోభన్ మాట్లాడుతూ పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టె విషయాన్ని తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేజ్రీవాల్ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమనాథ్‌భార్తి, డాక్టర్ సుధాకర్, బుర్ర రాముగౌడ్, శోభన్‌బాబు, సయ్యద్ గఫార్, ఎస్సీ,ఎస్టీ కాన్ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.మహేశ్వర్‌రాజ్, గోల్లపల్లి దయానందరావు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాశోభన్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న గద్దర్

# బస్ టెర్మినల్ పాయింట్స్

**ఇక నగరం వెలుపలికే**

**ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో సర్కారు ఆలోచన**

హైదరాబాద్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : బస్సులను ఎక్క డంటే అక్కడ ఓ అరగంట నిలుపుదల చేయాలంటే చాలా సమస్య ఎదురవుతోంది. ట్రాఫిక్ నేపథ్యంలో మరింత జఠిలం అవుతోంది. అది కూడా ఎదో సికింద్రాబాద్ లాంటి చోట్లనే కాదు.. మొత్తం గ్రేటర్ హైదరాబాద్ నగరంలోనే సిటీ బస్సులన్నీ నిలుపుదలపై పలు సమస్యలు ఎదుర్కొం టున్నాయి. ముఖ్యంగా బస్సు డ్రైవర్లు, కండక్టర్లు తమ షిఫ్టు ముగిసినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఎక్కడ ఆపినా ఇతర వాహనాల నుండి హారన్న మోతలే.. ఉదా.. సికింద్రాబాద్ రైల్ నిలయం మార్గాన్ని తీసుకుంటే ఈ మార్గంలో మద్యాహ్నం పూట షిఫ్టు మారినప్పుడల్లా బస్సు లను అక్కడే పార్కు చేసేసి ఇంటికి వెళ్లి పోతుంటారు. మరో షిఫ్టిలోకి వచ్చే వారు డ్యూటీలో చేరాక ఆ బస్సులను అప్పగిస్తుంటారు. చాలా వరకు మద్యాహ్నం సమయాలలోనే ఇలాంటి ఆర్‌టిసి టెర్మినల్ పాయింట్స్ సమస్య ఉత్పన్నమ వుతోంది. అది కూడా రద్దీగా ఉన్న వేళల్లో కావడంతో సమస్య మరింత జఠిలం అవుతోంది. సికింద్రాబాద్‌తో పాటు, మెహదీపట్నం, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బినగర్ తదితర ప్రాం తాలలో బస్సులను నిలిపి ఉంచే వారు. ఇది ఒకప్పుడు ఎలా నిలుపుదల చేసుకున్నా ఎవరూ పెద్దగా పట్టించుకో లేదు. ఇప్పటి పరిస్థితులు మారడం తెలిసిందే. నిజానికి హైదరా బాద్ మహా నగరం అంచలంచలుగా విస్తరిస్తోంది. ఇందుకు అనుగుణంగానే అభివృద్ధి చెందాల్సినవి ఎన్నో ఉంటున్నా యి. ఓ 30 ఏళ్ల కిందట శివారు ప్రాంతాలను కున్న ప్రాం తాలు ఇప్పుడు సాక్షాత్తూ మహా నగరం పుణ్యమా అని అవన్నీ నగరం నడిబొడ్డులోనికే వచ్చాయి. దీనికి తోడు శివార్లు కూడా ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల సంఖ్య పెరు గుతుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఆ స్థాయిలోనే పెరుగు తూ వస్తున్నాయి.

ఈ క్రమంలో ఆర్‌టిసి టెర్మినల్ పాయిం ట్స్‌ను నగరం వెలుపలికి మార్చాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంటోంది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లాంటి చోట్ల తప్పని సరి కావచ్చేమో కానీ, ఇతర ప్రాంతాల్లో అలా ఉండక పోవ చ్చని, ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుండడంతో టెర్మినల్ పాయింట్స్‌ను విస్తరించక తప్పదని అధికారులు చెబుతున్నా రు. ఈ మేరకు ఇప్పటికే హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికే ఆర్‌టిసి యాజమాన్యానికి లేఖలు కూడా రాశారు. దీంతో ఆర్‌టిసి బస్సులు ప్రస్తుతం ఉండే టెర్మినల్ టెర్మిన ల్స్ మీదుగా కొత్తగా ఏర్పడే టెర్మినల్స్ వరకు వెళ్లి అక్కడి నుండి తిరిగి రానున్నాయం టున్నారు. కనీసం ఓ 20-25 టెర్మినల్స్ పాయింట్స్‌ను ఇతర ప్రాంతాలకు మార్చక తప్ప దంటున్నారు. కాగా ప్రస్తుతం ఉన్న బస్ టెర్మి నల్స్‌ను కనీ సం ఓ 20 లేదా 25 కిలోమీటర్ల దూరంలో అయినా ఏర్పా టు చేయాలని భావి స్తున్నారు. కొత్త టెర్మినల్ పాయింట్స్ ఏర్పాటుచేస్తే ఆయా ప్రాంతాలలో రవాణా వ్యవస్థ మరిం త పటిష్టంగా మారుతుందని, ఆయా ప్రాంతాలు కూడా మరింతగా అభివృద్ధి చెందుతాయని పలువురు గుర్తు చేస్తున్నారు.



# కేసీఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. 2వ వార్డు రసూల్‌పుర ఇందిరమ్మ నగర్‌కు చెందిన చంద్రమ్మకు మెరుగైన వైద్యం కోసం మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పనస సంతోష్, సదానంద్ గౌడ్, తేజ్‌పాల్, శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

# 1వ వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు చేయడంతో పాటు బస్తీ దావఖానను ఏరా ్పటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ అజిత్‌రెడ్డి తెలిపారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు విజ్ఞపి ్త మేరకు బుధవారం సిఈఓ అజిత్‌రెడ్డి, ఇంజనీర్లు గోపాలక్రిష్ణదాస్, బాలక్రిష్ణ ఫనికుమార్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్‌లతో కలిసి రామన్నకుంట చెరువు, బాపూజీ నగర్, సౌజన్య కాలనీ, మలానీ కాలనీ, పద్మవతి కాలనీ, పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీ నగర్‌లో బస్తీ దావఖాన ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని సేకరించారు. సౌజన్య కాలనీలో రోడ్లు నిర్మించేందుకు త్వరలో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రామన్నకుంట చెరువులో పాడైన పైప్‌లైన్లను తొలగించాలని, చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కల తొలగించాలని జె.ఎం.ఆర్. అధికారుల దృష్టికి తెచ్చారు. అందుకు సిఈఓ సానుకూలంగా స్పందించారు.



# కోర్టు తీర్పుతో సంబరాలు చేసుకున్న టీఆర్ఎస్ నాయకులు

**నార్సింగి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** కోర్టు తీర్పుతో గండిపేట్ మండల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాను పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. గతంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఓ పార్కులో మంచి నీటి రిజర్వా యర్ నిర్మాణంకు భూమిపూజ చేశారు. ఈ పార్కు స్థలంలో రిజర్వాయర్‌లు కట్టకూడదని స్థానికులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ప్రజోపకరమైన మంచినీటి రిజర్వాయర్ కట్టుకోవచ్చుని తీర్పునివ్వడంతో టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటు న్నారు. ఈ సందర్భగా మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ టీఆర్ఎస్ అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు తదితరులు రిజర్వాయర్‌కు భూమి పూజ చేసిన స్థలానికి వెళ్లి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మంది ప్రజల దాహార్తిని తీర్చేందుకు రిజర్వాయర్‌ను నిర్మిస్తుంటే కొంతమంది స్వార్థంగా ఆలోచించి కోర్టుకెళ్లి ఇన్నాళ్ల సమయంను వృధా చేశారని పేర్కొన్నారు. ఈ సంబరాలలో విష్ణువర్ధన్‌రెడ్డి, సీతారాం ధూలిపాళ, నవీన్, లక్ష్మణ్‌రావ్, బాల్‌రెడ్డి, రఘు, శ్యామ్, దిలీప్, ధీరజ్, లక్ష్మీశ్రీ, శివగంగా తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న టీఆర్ఎస్ నాయకుల దృశ్యం

# నాలా పనుల పరిశీలన

**చిక్కడపల్లి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని కూరగాయల మార్కెట్ వీధిలో నిర్మిస్తున్న నాలా పనులను బుధవారం ముషీరాబాద్, అంబర్‌పేట ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్‌లు సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వై.అమృత, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, సయ్యద్ స్లామ్, ఖదీర్, శ్రీదర్‌రెడ్డి, జనార్దన్, రూపేందర్, మనోహర్, పద్మాకాలనీ అసోసియేషన్ నాయకుడు రితీష్‌కుమార్, సురేందర్, నల్లకుంట రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయుడు, ఉపాధ్యక్షుడు అశ్విన్, హైదరాబాద్ జిందాబాద్ కార్యదర్శి వీరయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, డాక్టర్ అమర్‌నాథ్, కృష్ణబాబు, ఉత్తం, గోపాల్, రమేశ్ నాయుడు, సత్యనారాయణ, ప్రశాంత్, అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్

పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను ప్రభుత్వమే భరించాలి

## ఫీజురియంబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నారు : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** పేదకులాలకు చదువుకోకుండా విద్యకు దూరం చేసే కుట్ర పథకం ప్రకారం జరుగుతుందని ఒవైపు ఫీజులు పెంచుతూ మరోవైపు మొత్తం ఫీజుల చెల్లించకుండా ఫీజురియంబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నారని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు కాచిగూడలో జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 81 ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు పెంచాలని హైకోర్టు తీర్పు చెప్పినందున విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలన్నారు. ఎస్సీ,ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వం మొత్తం ఫీజులు ఇస్తుంటే ..మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని కానీ బిసి,ఈబిసి విద్యార్థులకు 10వేల ర్యాంకు వరకు మొత్తం ఫీజులు ఇస్తూ మిగతావారికి 35వేలు ఇస్తున్నారన్నారు. కానీ కాలేజీల ఫీజులేమో 35వేల నుంచి 1,70వేల వరకు ఉంటే 35వేలకంటే ఎక్కువ ఫీజు కట్టలేక విద్యార్థులు చదువులు మానేస్తున్నారని కావున ప్రభుత్వమే మొత్తం ఫీజులు చెల్లించాలన్నారు. అలాగే 11 ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం అందులోకూడా ఎస్సీ,ఎస్టీ,బిసి రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ,విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావిధానంలో మార్పులు అవసరం : ఎంపి రంజింత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** మారుతున్న కాలానుగుణంగా విద్యావిధానమలో మార్పులు అవసరమని ఎంపి రంజిత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు సోమాజిగూడలోని ఐటిసి కాకతీయలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీకోజీ ఎడ్యూకేషన్ టెక్నాలజీ ఏర్పాటు చేసిన సికోజీ మొబైల్‌యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా రంజిత్ రెడ్డి మాట్లడతూ విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య అనుభంధం విదేశాల్లో భిన్నంగా ఉంటుందన్నారు. అక్కడ ఒక్కో విద్యార్థికి ముఖాముఖిగా కోచింగ్ ఉంటుందని భారతదేశంలో విభిన్న గ్రహణశక్తి కలిగిన విద్యార్థులందరికీ కలిపి ఒకే విధమైన బోధన జరుగుతుందన్నారు. విదేశాల్లో ఉన్నవారు నిర్దిష్టమైన సబ్జెక్ట్‌లో నైపుణ్యం సాధించి, దానిపై పూర్తి పట్టు సాధిస్తారన్నారు. జీకోజీ వంటి స్టార్టప్‌లు విద్యార్థికి తమ ప్రత్యేకతలను చాటుతాయని కాన్సెప్ట్ బాగా అర్థం చేసుకోగలుగుతారన్నారు. ఈకార్యక్రమంలో ఐటీశాఖ కార్యదర్శి జయేష్‌రంజన్, డాక్టర్ నవాబ్ మీర్ అలీఖాన్, డాక్టర్ కందాడి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లాల్‌దర్వాజ మోడ్ వద్ద నిరసన

**చార్మినార్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** వినాయక సాగర్ వద్ద నిమజ్జనానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేయనందుకు నిరసనగా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం పాతబస్తీ లాల్‌దర్వాజ చౌరస్తా వద్ద సమితి సభ్యులు, గణపతి భక్తులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, బిజెపినా యకులు మాట్లాడుతూ లక్షలాది హిందూ భక్తుల మనోభావాలను కించ పరుస్తూ, హిందూ వర్గానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయాలని మండపాల నిర్వాహకులను వారు కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వినాయక సాగర్ వద్ద నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కె.మహేందర్, బిజెపి నాయకులు పాశం సురేందర్, ఎం.కుమార్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు ఫృద్వీరాజ్, భజరంగ్‌దళ్ ప్రతినిధులు ముఖేష్‌తో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



లాల్‌దర్వాజ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు



# కమిషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ సిటి యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గన్‌ఫౌండ్రి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** హైదరాబాద్ సిటి యూనిట్ హైదరాబాద్ పోలీస్ కమీషన్ ఆఫ్ పోలీస్ విభాగం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ ఎన్నికల అధికారి వ్యవహరించారు. అధ్యక్షులుగా ఎ.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎ.రణధీర్ చక్రవర్తి, ఎస్‌పి. జ్యోతి, కార్యదర్శిగా ఎస్.గజానంద్, జాయింట్ సెక్రటరీలుగా జి.రవీందర్, పి.వాసు, కోశాధికారిగా ఇస్మాయిల్ ఖురేషీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహ్మద్ నహీముద్దీన్, ప్రచార కార్యదర్శి సయ్యద్‌హాజిపాషా, స్పోర్ట్ కార్యదర్శిగా ఎం.ఎహలీం, కల్చరల్ కార్యదర్శిగా పి.ఎస్.టి వినోద్‌కుమార్, కార్యవర్గసభ్యులుగా వివిఎల్.నర్సింహ్మారావు, మహ్మద్‌హబీబ్ యురెహ్మాన్, అతుల్‌ఖాన్ ఎన్నికయ్యారు. 2025 వరకు కొనసాగుతారన్నారు. నూతనంగా నియాకమైన వారికి టిఎన్‌జిఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్లరాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రతాప్, సిటి అధ్యక్షులు శ్రీరామ్ పత్రాలను అందచేశారు.

# ఉమెన్ బ్యారక్‌ను ప్రారంభించిన ఏసీపీ ఆకుల శ్రీనివాస్

**తార్నాక, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ ఓ.యూ పిఎస్‌లో మహిళా పోలీస్ ఆఫీసర్ల కు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉమెన్ బ్యారక్‌ను సోమవారం కాచిగూడ ఏసీపీ ఆకుల శ్రీనివాస్ ప్రారంభించారు. మహిళా పోలీస్ సిబ్బందికి సౌక ర్యంగా ఉండేందుకు వారికి ప్రత్యేక బ్యారక్ అవసరం అన్నారు. ఈ సందర్భంగా బ్యారక్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్న ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్, ఎస్సైలు లక్ష్మినారాయణ, నరేష్, భార్గవి పాల్గొన్నారు.



ఓయూ పిఎస్ ఆవరణలో ఉమెన్ బ్యారక్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ ఆకుల శ్రీనివాస్



నగరంలో జరిగిన రంగ్‌తాళ్ కార్యక్రమంలో దాండియా ఆడుతున్న యువతులు

# ఘనంగా సంస్కృత దినోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** బర్కత్‌పురాలోనిఅవంతి కళాశాలలో బుధవారం సంస్కృత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్కృత శాఖ నిర్వాహణలో జరిగిన ఈ వేడుకలకు సంస్కృత అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మంచి సంస్కారమున్న మనిషిగా ఎదగడానికి ద్వితీయ భాషలను అందులోనూ సంస్కృత భాష ప్రధానపాత్ర పోషిస్తుందన్నారు. వేదాలలోని, కావ్యాలలోని, గురుశిష్య బంధాన్ని గురించి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. అవంతి కళాశాల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ముందుంటుందని ప్రశంసించారు. ప్రిన్సిపల్ డా.పి.వీరసోమయ్య మాట్లాడుతూ ద్వితీయ భాషగా సంస్కృతం తీసుకోవడం వల్ల భారతీయ సాహిత్యం, వేదసాహిత్యం తెలుసుకోగలుగుతారని, ప్రాచీన సాహిత్య విలువలు విద్యార్థులు తెలుసుకోవాలని బోధపరిచారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే ద్వితీయభాషా హెచ్‌ఓడి శిష్టా మాధవి వందన సమర్పన చేసి ముగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నీలకంఠం

# గ్రంథాలయ ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రజరీ ద్వారా జీతాలు

### - జిల్లా గ్రంథాలయాల సంస్థ పెన్షనర్ల సంఘం తీర్మానం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గ్రంథాలయాల్లో పనిచేస్తున్న ఉద్యో గులకు 010 పద్దు కింద ట్రజ రీ ద్వారా జీతాలు వచ్చే విధం గా కృషి చేయాలని తెలంగాణ జిల్లా గ్రంథాలయాల సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్ణయించింది. బు ధవారం అశోక్‌నగర్‌లోని నగ ర కేంద్ర గ్రంథాలయంలో సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం సలహాదారు తుమ్మ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు వీరప్ప, ప్రధాన కార్యదర్శి సోమశివయ్య తదితరులు పాల్గొన్నారు. పెన్షనర్లకు జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని సమావేశం తీర్మానించింది.

# భార్యపై చేత బడి చేయటానికి యత్నం - భర్త, భూత వైద్యుడు అరెస్ట్

**చార్మినార్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధ పడుతున్న ఓ భార్యను భూత వైద్యుడు సహాయంతో చేత బడి చేయించి చంపటానికి యత్నించినందుకు భర్తతో పాటు భూత వైద్యుడిని కామాటిపుర పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కామాటిపుర ఇన్‌స్పెక్టర్ రాంబాబు కథనం ప్రకారం......నవాబ్ సాహెబ్‌కుంట ప్రాంతానికి చెందిన ముబీన్ వృత్తి రీత్యా మోటార్ సైకిల్ మెకానిక్. ఇతనికి పాతబస్తీ రంనాస్‌పుర ప్రాంతానికి చెందిన అలియాబేగంతో వివాహం జరిగింది. గత కొంత కాలంగా అలియాబేగం అనారోగ్యంతో బాధ పడుతున్నది. రెండో వివాహం చేసుకోవాలని ముబీన్ నిర్ణయిచుకున్నాడు. పాతబస్తీ చాంద్రాయణగట్టలో నివాసం ఉంటున్న భూత వైద్యుడైన ఫరీద్‌ను ముబీన్ కలిశాడు. చేతబడి చేయటానికి భూత వైద్యుడిని ఇంటికి తీసుకొచ్చిన విషయాన్ని గ్రహించి ఇంటి యజమాని అడ్డుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని భూత వైద్యుడు చేతబడి చేయటానికి ఉపయోగించిన పూజ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. భూత వైద్యుడు ఫరీద్, మోటార్ సైకిల్ మెకానిక్ ముబీన్‌ను అరెస్ట్ చేశారు.



బల్వంత్‌రెడ్డిని సన్మానిస్తున్న కౌన్సిలర్ శివారెడి

# భావి భారత పౌరులకు బంగారు భవిష్యత్తునిచ్చేది ఉపాధ్యాయులే

**నార్సింగి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** భావి భారత పౌరులకు బంగారు భవిష్యత్తును ఇచ్చేది ఉపాధ్యాయులేనని కోకాపేట్ కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గండిపేట్ మండలం కోకాపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయుడు బల్వంత్‌రెడ్డి, ఇతర అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత నిస్వార్థంగా మన ఎదుగుదలను ఆశించేది గురువులేనని తెలిపారు. ఉపాధ్యాయులను సన్మానించిన వారిలో మెండె నాగేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 11న మునుగోడులో బిసిల ఆత్మీయ సభ

### పోస్టర్ ఆవిష్కరించిన బిసిసంఘాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్యాంకురుమ, విక్రంగౌడ్, బడేసాబ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** ఈనెల 11వతేదీన మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు పట్టణకేంద్రంలో వేలాదిమందితో బిసిల సభ, జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు పలు బిసిసంఘాల నేతలు తెలిపారు. ఈమేరకు బుధవారం అంబర్‌పేట్‌లోని మహాత్మాజ్యోతిభాపూలే విగ్రహం వద్ద కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిసి యువజనసంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, బిసి విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, ఎంబిసి సంచార జాతుల సంఘం బడేసాబ్, ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, సింగం నగేష్, పానుగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు



పూజలో పాల్గొన్న ఆర్వీమహేందర్‌కుమార్



పూజల్లో పాల్గొన్న శాంతిదేవి



హోమం నిర్వహించిన దృశ్యం



దీక్షలో పాల్గొన్న భగవంత్‌రావు, జి.రామన్‌గౌడ్

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్దలతో కొనసాగుతున్నాయి. కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాలలోని బస్తీలు, కాలనీలలో కొలువుదీరిన గణనాధులకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆసిఫ్‌నగర్ నగర్ డివిజన్ మండలగూడలో దత్తాత్రేయ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు, టీఆర్ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సి.హెచ్. ఆనందర్‌కుమార్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ ఆసిఫ్‌నగర్ డివిజన్ అధ్యక్షులు సి. లక్ష్మినారాయణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వీరికి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. పూజల్లో స్థానిక నాయకులు సంజయ్ కుమార్, రాజు, మహేష్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

**బాంజావాడిలో :** కార్వాన్ డివిజన్ బాంజావాడిలో నవభారతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధున్ని బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఠాకూర్ అమర్‌సింగ్‌కు మండప నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజల్లో వెంకటేష్‌సాగర్, సంతోష్‌చారి, సుభాష్‌సాగర్, దీప్‌సింగ్, వెంకటేష్ పహిల్వాన్, శ్యాంచారి, కిరణ్‌సాగర్, యాదగిరి, సాయి, సంతోష్ పాల్గొన్నారు.

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజలు భక్తి శ్రద్దలతో ఏర్పాటు చేసుకున్న వినాయకచవితి ఉత్సవాల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం సక్రమంగా పట్టించుకోవడం లేదని బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్ ఆరోపించారు. నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లును ప్రభుత్వం సక్రమంగా చేయడం లేదని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ బుధవారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు డా.భగవంత్‌రావు దీక్ష చేపట్టవలసి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షలో పాల్గొన్న రామన్‌గౌడ్ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు దీక్షలో బిజెపి నాయకులు పి.ప్రసాద్, సత్యనారాయణలాల్, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ :** గోల్నాక డివిజన్‌లోని గంగానగర్, నల్లకుంట డివిజన్‌లోని తిలక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకమండపాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సందర్శించి శ్రీవిఘ్నేశ్వరుడికి ఘనంగా పూజలు నిర్వహిం చారు. అనంతరం నిర్వహకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**యూసుఫ్‌గూడ :** గాయత్రినగర్‌లో బిజెపి నాయకులు అభిషేక్ ఏర్పాటుచేసిన వినాయక మండపంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొ ని పూజలు నిర్వహించారు. బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, నియోజక వర్గం బిజెపి అధ్యక్షులు మాదవరం కాంతారావు, ఓబిసి మోర్చ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ముదిరాజ్, విజయ్‌కుమార్ శ్రావణ్, కృష్ణశర్మ, జిత్తు, లాల్‌సింగ్, వాసు, సందీప్, పాల్గొన్నారు.

**రహ్మత్‌నగర్ చౌరస్తాలో :** రహ్మత్‌నగర్ చౌరస్తాలో గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో పెద్ద సంఖ్యలో పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని గణనాదునికి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటి ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు భవాని శంకర్, నటరాజ యాదవ్, రవిందర్‌రెడ్డి, మున్నా స్వామి, దేవేందర్, సాయిసూరజ్, పాల్గొన్నారు.

**బేగంబజార్ :** ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను ప్రజలు జరుపుకోవాలని ఉద్యమనేత, టిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ ప్రజలను కోరారు. ఇసామియా బజార్‌లో ఏర్పాటు చేసిన మండపంలో వినాయక ప్రతిమకు ఆర్వీమహేందర్‌కుమార్ ప్రత్యేక పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో దిలిప్‌ఘనాతే, సతీష్‌గౌడ్, ఆర్.ఎ.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న కాలేరు వెంకటేష్

**బేగంబజార్ :** కలసిమెలసిగా అందరు పండుగులను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని గోషామహల్ నియోజవర్గం టిఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి కోరారు. వినాయక ఉత్సవాల భాగంగా పాల్గొన్న టిఆర్ఎస్, లక్ష్మన్, మజ్లీస్‌నాయకులు శ్రీనివాస్, ప్రమోద్‌జైన్‌లను శాలువ కప్పి సన్మానించారు.

**బేగంబజార్ :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నాంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రత్యేక పూజలను చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ముగింపు వరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ప్రమోద్‌కుమార్‌అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

**చిక్కడపల్లి :** భక్తులుతిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న నవరాత్రోత్సవాల్లో భాగంగా హోమాది కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు ఎవిఎస్. రమణమూర్తి, జి.హరిత, ఓ.మోహన్‌రావు, సి.వెంకటగోవిందరావు, సిహెచ్.రాజా శ్రీనివాస్, కె.హనుమంతరావు, డాక్టర్ ఎన్.వెంకటరమ ణరావు, కె.రాజు, జె.సురేఖ, పి.అరుణశ్రీ, కె.స్వ రూప, బి.శివకుమారి, ఆలయం పూర్వ చైర్మన్ బిఎన్.శ్రీనివాస్‌రావు యాదవ్, ఎ.దశరత్, భక్త బృందం సభ్యుడు జి.గజానంద్ పాల్గొన్నారు.

**రామ్‌నగర్‌లో :** గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా రామ్‌నగర్‌లో వినాయక యూత్ అసోసియేషన్ నిర్వాహకులు నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గణపతి మండపాన్ని మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ సందర్శించి ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నగర కాంగ్రెస్ ఉపాధ క్షుడు పాశం అనీల్‌యాదవ్, వీడీ.కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలను మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

**స్ట్రీట్‌నెంబర్-10 :** చిక్కడపల్లి స్ట్రీట్‌నెంబర్-10లో జగదీశ్ నాయి, నాయి సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి ఇండస్ట్రీయల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సి.పార్థసారథి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామ్‌నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు కలకోట అరుణ్, బిజెపి నేత జైపాల్ రెడ్డి, భరత్‌భూషణ్ పాల్గొన్నారు.



పాల్గొన్న పన్నాల హరీష్‌రెడ్డి, మాదవరం కాంతారావు



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి



పూజలో పాల్గొన్న ఆనంద్‌కుమార్‌గౌడ్



పూజలు నిర్వహిస్తున్న అంజన్‌కుమార్ యాదవ్



పూజలు చేస్తున్న రేఖ యాదగిరి, నాగేష్ యాదవ్

**నార్సింగి :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో గణపతి పూజలు కన్నుల పండువగా సాగుతున్నాయి. చైర్ పర్సన్ రేఖ యాదగిరి, సీనియర్ నేత గొల్ల నాగేష్ యాదవ్, మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప యాదవ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని యువతను, భక్తజనులను అభినందించారు. హైదర్షాకోట్‌లోని పెద్దమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన గణపతి వద్ద మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డి, నాయకులు పెంటన్న, వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు



మినీట్యాంక్ బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనానికి సంబంధించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశించారు. సరూర్‌నగర్ మినీట్యాంక్బండ్‌పై గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించి అధికారులతో మాట్లాడారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం నిమజ్జనం సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. పరిసరాలను ఎప్పటికి అప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, గజ ఈతగాళ్ళను కూడా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

## హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం : సంరెడ్డి సురేందర్‌రెడ్డి



నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** హిందూ పండుగలపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. గణేష్‌నిమజ్జనానికి హుస్సేన్ సాగర్‌లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఐఎస్ సదన్ చౌరస్తాలో మలక్‌పేట, యాకుత్‌పుర నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిరసనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డిమాట్లాడుతూ హుస్సేన్‌సాగర్‌వద్ద ప్రభుత్వం ఎలాంటి నిమజ్జన ఏర్పాట్లు ఏర్పాట్లు చేయకుండా పండుగ వాతారణాన్ని నీరుగార్చేలా కుట్ర చేస్తుందని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. కాగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిని పోలీసులు బలవంతంగా సైదాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సుభాష్‌చందర్జీ, కూసూరు సహదేవ్‌యాదవ్, వీరేందర్‌బాబు, అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా వార్డుల అభివృద్ధి : చైర్‌పర్సన్ అనురాధ

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బ్రాహ్మణపల్లి 6వ వార్డు కౌన్సిలర్ కొండ్రు మల్లేష్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను వైస్ చైర్‌పర్సన్ హరితధనరాజ్ గౌడ్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లిలో సీసీ రోడ్డు పనుల కొరకు రూ.48 లక్షల మున్సిపల్ నిధులు మంజూరుచేసి పనులు ప్రారంభించామని తెలిపారు. అదే విధంగా ప్రతి వార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, అనురాధ దర్శన్, కొత్తకుర్మా మంగమ్మశివకుమార్, కాకుమాను సునీల్, రొక్కం అనితశేఖర్‌రెడ్డి, బండారి బాలరాజ్, కంబాలపల్లి ధనరాజ్, శివలింగం, రవీందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనానికి అవసరమైన మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డి డిమాండ్ చేశారు. హుస్సేన్‌సాగర్‌లో గణేష్ నిమజ్జనం కోసం ఎప్పటిలాగే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కొత్తపేట రైతుబజార్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఏటా ఏ విధంగా చేస్తున్నారో అదే విధంగా ఈసారి కూడా ఏర్పాటు చేసి హిందువుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు బాణాల ప్రవీణ్, ఆర్కెపురం, సరూర్‌నగర్ బీజేపీ అధ్యక్షులు రాములుయాదవ్, సిద్దుముదిరాజ్, నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, సతీష్, నరేష్, శివ, రమేష్ పాల్గొని ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** ఉత్తమ విద్యాబోధన చేసిన ఉపాధ్యాయురాలికి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట జిల్లా తరపున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాగోల్‌కు చెందిన ఇందిరారెడ్డని సీత ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఎఎస్‌అధికారి బి.లక్ష్మికాంతం, గవర్నర్ ఘట్టమనేని బాబురావు, గందన్ని శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి.విజయరంగ, జితేంద్రదేవి, డాక్టర్ ఇందిరాప్రియదర్శిని పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయురాలని సత్కరించారు.

## భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నాదర్‌గుల్ వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో భజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కనుల పండువగా జరిగింది. ఊరేగింపుకు ముందు వినాయకుడి చేతిలోని లడ్డూను వేలం వేయగా కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్ కుటుంబ సభ్యులు రూ.80 వేలకు దక్కించుకున్నారు. అదే విధంగా శాలువాను ప్రణీత్ అనే భక్తులు కైవసం చేసుకున్నాడు. నిమజ్జన ఊరేగింపు శోభాయాత్రలో రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, దడిగ శంకర్, రామోజీ అమిత శ్రీశైలంచారి, గూడెపు ఇంద్రసేనలతో పాటు పెత్తుల్ల పుల్లారెడ్డి, పోరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పాలుబాయి అశోక్, ఏనుగు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణపయ్యకు బండి సంజయ్ పూజలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, ఎంపి బండిసంజయ్ బాలాపూర్ గణేషుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం రాత్రి బాలాపూర్ గణేష్ మండపాన్ని సందర్శించిన ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం లభించింది. అనంతరం ఆయన బిజెపి నాయకులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి బండి సంజయ్‌ను సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకులు కొలన్ శంకర్‌రెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్, సంగప్ప, బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పర్వతారోహకుడికి మంత్రి అభినందన

**సైదాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో, యూరప్‌లోని ఎల్బ్రస్ పర్వతాలను అధిరోహించిన పర్వతారోహకుడు వై.నితిన్ మంగళవారం మంత్రి హరీశ్‌రావును బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండ యాదగిరి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర్వతారోహకుడు నితిన్‌ను మంత్రి ఘనంగా సన్మానించారు.

## తుర్కయంజాల్ పురపాలక సంఘం భవన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ పురపాలక సంఘం నూతన భవన నిర్మాణం మంత్రి కేటీఆర్ వచ్చి శంకుస్థాపన చేసినా పనులు కార్యరూపం దాల్చడంలేదని మంత్రి శంకుస్థాపన చేసిన శిలాఫలకానికి పాలాభిషేకం చేసి, అక్కడే బైఠాయించి భవన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ



నిరసన కార్యమ్రం చేపడుతున్న చైర్‌పర్సన్ అనురాధ, కౌన్సిలర్లు తదితరులు

మున్సిపాలిటీ అభివృద్ధికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అవరోధంగా మారారని, కోర్టు కేసులున్న వివాదాస్పద సర్వే నెంబర్‌లో మంత్రి కేటీఆర్‌తో మున్సిపల్ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేయించారని విమర్శించారు. బిల్డింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని లేదంటే, వచ్చే మున్సిపల్ సమావేశాన్ని శిలాఫలకం దగ్గర టెంట్ వేసి అక్కడే నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ హరితాధనరాజ్‌గౌడ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు రొక్కం అనితాచంద్రశేఖర్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, కాకుమాను సునీల్,కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, కంబాలపల్లి ధనరాజ్, మేతరి అనురాధ దర్శన్, నక్క శివలింగంగౌడ్ , బండారి బాలరాజ్, బొక్క రవీందర్ రెడ్డి,నాయకులు నారని శేఖర్‌గౌడ్, బొక్క గౌతంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియులో మినీ క్యాబ్ డ్రైవర్ల చేరిక

**ఉప్పల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు పోరాటం చేస్తుందని సిఐటియు ఉప్పల్ కార్యదర్శి జె.వెంకన్న పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ సిఐటియు కార్యాలయంలో మినీ క్యాబ్ డ్రైవర్స్ ఉప్పల్ టు ఘట్‌కేసర్ నాయకులు సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జె.వెంకన్న మాట్లాడుతూ మినీ క్యాబ్ డ్రైవర్ల సమస్యలపరిష్కారంకోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. రవాణా రంగం, ట్రాన్స్‌పోర్టు కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మినీ క్యాబ్ డ్రైవర్లు గణేష్, నరేందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, రవిరాజు, రాజేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, కార్పొరేటర్ చేతన

**ఉప్పల్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉప్పల్ మండల పరిధిలోని ఉత్తమ ప్రతిభ చూపిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హబ్సిగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, మండల విద్యాధికారి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గుర్తింపు ఉందని, ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హిందువుల పండుగలంటే సిఎం కెసిఆర్‌కు ఎందుకు చులకన : సామ రంగారెడ్డి



నిరసన కార్యక్రమంలో సామ రంగారెడ్డి, బిజెపి నాయకులు తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకునేలా ఏర్పాట్లు చేయాలంటూ ర్యాలీ నిర్వహించిన భాగ్యనగర్ ఉత్సవ సమితి నాయకులను అరెస్టు చేసినందుకు ప్రభుత్వ తీరుకు నిరసనగా రంగారెడ్డిజిల్లా అర్బన్ బిజెపిఅధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో చింతలకుంట చౌరస్తాలోని చాకలి ఐలమ్మ విగ్రహంవద్ద కార్పొరేటర్లు, నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ వినాయక సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిమజ్జన ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వ తీరును ఖండించారు. హిందువులమనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. హిందువుల పండుగలంటే సిఎంకు ఎందుకు చులకనభావమని ప్రశ్నించారు. తక్షణమే నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఎల్బినగర్ కన్వీనర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు వంగ మధుసూదన్‌రెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, రంగ నరసింహగుప్త, నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చింతల సురేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణనాథునికి పీఠాధిపతి పూజలు



పూజలు చేస్తున్న ద్వారకామాయి పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ బాలాపూర్ గణనాథుడిని శ్రీపాద శ్రీవల్లభ వంశానికి చెందిన శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బాలాపూర్‌కు విచ్చేసిన స్వామీజీకి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజారులు వేద మంత్రోచ్చారణతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీకి నిర్వాహకులు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఆ తర్వాత స్వామీజీకి పాద పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో మాతాజీ మల్లాది విజయశ్రీ, సాయి లలిత్, చారిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి

**హయత్‌నగర్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ జాయింట్ కన్వీనర్‌గా ఎంపికైన సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు బండారి భాస్కర్ జీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ ఆదేశానుసారం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ ప్రజలను చైతన్య పరిచి రానున్న ఎన్నికల్లో బీజేపీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చారిత్రాత్మకం: పారిజాత, అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కేంద్రంలో నరేంద్ర మోడి సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో చేస్తున్న విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగా ఎఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, తెలంగాణ పిసిసి



యాత్ర సఫలంగా కావాలని 1116 కొబ్బరి కాయలు కొట్టిన పారిజాత, అమరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు

కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డిలు అన్నారు. దేశంలోని 13 రాష్ట్రాల మీదుగా 150 రోజుల పాటు 4571 కిలోమీటర్ల మేర రాహుల్ చేయనున్న పాదయాత్ర సఫలీకృతంకావాలని ఆకాంక్షిస్తూ బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్‌లోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో 1116 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ పాలనలో అన్యాయమైన దేశంలోని ప్రజలకు అండగా కాంగ్రెస్ ఉంటుందని భరోసా ఇస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకోవడం రాహుల్ చేపట్టిన భారత జోడో యాత్ర చారిత్రాత్మకమని వారన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, టిపిసిసి కార్యదర్శి వంగేటి ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్, డిసిసి ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాలు నాయక్, పార్టీ నాయకులు ఎర్ర జైహింద్, నవారు మల్లారెడ్డి, బాల్‌సింగని జంగయ్య, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్గంటి విజయ్‌కుమార్, సుభాన్ యాదవ్, సామ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య నీరాజనం



ప్రతిభను కనబర్చిన నృత్య కళాకారిణులతో నిర్వాహకులు

**సైదాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** వినాయక ఉత్సవాల సందర్భంగా లక్ష్మినగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, వైఎస్ఆర్ మూర్తి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య నీరాజనం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ వైఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ నాట్య కళాకారులు తమ ప్రతిభతో తెలుగువారి కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింప చేస్తున్నారని అన్నారు. ముఖ్య అతిథి కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, నృత్య కళానిధి వేలూరి సుమిత్ర మాట్లాడుతూ భారతీయ నృత్యకళ ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడే ఒక అద్భుత ప్రక్రియ అని అన్నారు. దీపిక, సంగత, అనుదీప్తి ప్రదర్శించిన నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. నాట్య సౌరభ బిరుదుతో వారిని దేవాలయ కమిటీ తరపున సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలకు చెందిన రేణుక ప్రభాకర్, ఝాన్సీరామ్, వేలూరి సుమిత్రలను గురుదేవోభవ బిరుదుతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సంచాలకులు బూర్గుల భానుప్రసాద్, కోశాధికారి సుబ్రమణ్యశాస్త్రి, వేదుల కనకదుర్గ, ఒవిఎస్‌డి ప్రసాద్, శేషగిరిరావు, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద కొనసాగుతున్న పూజలు



గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ గీత తదితరులు



గణనాదుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్



పూజలు చేస్తున్న గజానంద యూత్ అసోసియేషన్ సభ్యులు



పూజల్లో పాల్గొన్న బాలకృష్ణయాదవ్, వినోద్‌కుమార్



పూజలు నిర్వహిస్తున్న డిసిపి శ్రీనివాస్‌రెడ్డి గౌర విజయ్‌కాంత్



డిసిపి సునీల్‌దత్‌ను సన్మానిస్తున్న సామ ప్రభాకర్‌రెడ్డి

**ఉప్పల్, ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద పార్టీ నేతలు పూజలు నిర్వహించారు. చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, టిఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, ప్రభుత్వ సలహదారుడు టంకశాల అశోక్, పన్నాల దేవేందర్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, గంధం జ్యోష్న, పలువురు కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొని పూజలు నిర్వహించారు.

**సైదాబాద్, ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సందర్శించి లంబోదరుడికి పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ జంగం శ్వేత, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డిలు బండి సంజయ్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

**ఎల్.బి.నగర్, ప్రభాతవార్త:** చైతన్యపురి, కొత్తపేట డివిజన్‌లో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలను ఎల్బినగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి సందర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్, కుట్ల నరసింహయాదవ్, జైపాల్‌రెడ్డి, సంగీత, సోమిరెడ్డి, భాను, శరత్, కృష్ణారెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు. **ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో...** ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్‌కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణనాథున్ని నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సత్కరించారు.

**మలక్‌పేట, ప్రభాతవార్త :** గడ్డిఅన్నారం గణేష్ ఉత్సవ సమితి ఎం. మహేందర్‌రెడ్డి యూఅసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద తూర్పు మండల డిసిపి సునీల్‌దత్, మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్, డిఐ భాస్కర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి వారిని ఘనంగా సన్మానించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల శ్రీనివాస్‌గౌడ్, చీకోటి శ్రవణ్‌కుమార్, మడిగెల విజయ్, భాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు, గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. **గౌర విజయ్‌కాంత్ ఆధ్వర్యంలో...** మూసారాంబాగ్ యువశక్తి వ్యవస్థాపకులు గౌర విజయ్‌కాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహంవద్ద తూర్పు మండల అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ సురేష్, మణికంఠరాజు, భరత్‌కుమార్ పాల్గొన్నారు. **వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో...** అక్బర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహంవద్ద మాజీ ఛైర్మన్ బాలకృష్ణయాదవ్, మాజీ డైరెక్టర్ వంజరి వినోద్‌కుమార్‌లు పూజలు నిర్వహించారు. **నరేష్ ఆధ్వర్యంలో...** మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహంవద్ద టిఆర్ఎస్ నాయకుడు తలసాని సాయికిరణ్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **ఓల్డ్ మలక్‌పేటలో...** ఓల్డ్ మలక్‌పేట సాయిగణేష్ భవన్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహంవద్ద టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, టిడిపి నాయకుడు శ్రీనివాస్‌బాబు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునస్వామి ఆలయ ఛైర్మన్ చౌకి రవికుమార్, నిర్వాహకులు దయాకిరణ్, రాజేష్ పటేల్, చౌకి విజయ్‌కుమార్, రేవంత్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

**నాచారం, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాదులను సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అందులో భాగంగా నాచారం కార్తి కేయనగర్ కాలనీ వారు ఏర్పాటు చేసిన మండపాన్ని కార్పొరేటర్ సందర్శించారు. **శ్రీ విగ్నేష్ అసోషియేషన్ ఆద్వర్యంలో...** లాలాగూడ శేషపహాడ్‌లో శ్రీ విగ్నేష్ అసోషియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాదుడిని స్థానిక లాలాగూడ ఎస్సై జి.రవీందర్, మారెడ్‌పల్లి డిప్యూటీ తహసిల్దార్ ఎ.శివకుమార్, ఇర్ఐ మల్లేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ నరేష్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ వంశరాజ్, చంద్రశేఖర్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, హన్మంత్ రావు, అమర్ బన్సోడ్, నిర్వాహకులు విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**వనస్థలిపురం, ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో తెలంగాణ స్టేట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, పద్మారెడ్డి, యుగంధర్‌రెడ్డి, చిలుక మధుసూదన్‌రెడ్డి, లక్ష్మినారాయణగౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**నేరెడ్‌మెట్, ప్రభాతవార్త:** వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్‌లో గజానంద యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి యూత్ అసోసియేషన్ సభ్యులు చేపట్టిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గజానంద యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**సైదాబాద్, ప్రభాతవార్త:** యాకుత్‌పుర నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీలోని గణనాధుడి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు గణనాధుడి నిమజ్జనానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గణనాధుడి నిమజ్జనానికి వివిధ చోట్ల ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దిడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్‌ను సత్కరిస్తున్న బిజెపి నాయకులు



పూజలు నిర్వహిస్తున్న సామ సుందర్‌రెడ్డి తదితరులు



పూజలు నిర్వహిస్తున్న సాయికిరణ్, నరేష్ తదితరులు



పూజలు నిర్వహిస్తున్న బొల్లు కిషన్, రవికుమార్ తదితరులు



గణేశుడి పూజల్లో నందారెడ్డి తదితరులు



గణనాదుడికి పూజలు చేస్తున్న రెవెన్యూ, పోలీస్ సిబ్బంది